# అనగనగా ఒక్క దేశంలో

భాలే



అనగనగా....

ఒకానొక సంపన్న దేశంలో దేశమంతటా దేశాధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు (కంపల్సరీగా) జరుగుతున్నాయి.

ప్రతి ఇంట్లోనూ కేక్ కట్ చేసుకుని (కట్ చెయ్యకపోతే ఐపోయేడనే లెక్క! ఆ దేశంలో ప్రతి రెండో వాడూ గూఢ చారే! భార్యా భర్తలు ఒకరిపై నొకరు స్పైయింగు చేసుకున్నా ఆశ్చర్యం లేదు. ప్రభుత్వం దృష్టిలో పడిన ప్రతి 'నేరస్తుడికీ' అడ్రసు వుండదు) మొహాలపై నవ్వులు పులుముకుని ఆర్భాటంగా వీధుల్లో సంబరాలు జరుపుకుంటున్నారు. బాణా సంచా సంగతి సరేసరి! మిన్నుముట్టే ఉత్సాహంతో కుర్రకారు రైఫిల్సు గాల్లోకి పేలుస్తున్నారు. (బాల్కనీలపై నిలబడి వినోదం చూస్తున్న జనానికి తూటా దెబ్బ తగిలి చచ్చిపోయినా అడిగే దమ్ము లేదు. పై పెచ్చు మరణించినవాడి ఇంట్లో ఎవరూ ఏడవకూడదు. ఆ చావు అఫీషియల్‌గా 'వీరమరణం'గా పరిగణించబడుతుంది. నిశ్శబ్దంగా ఖననం చేసి అదే రోజున పార్టీ ప్రముఖులకి గ్రాండ్‌గా డిన్నర్ ఇవ్వాలి. - చెప్పటం మరిచాను - ఆ దేశంలో ఏకైక సింగిల్ పార్టీ. అందులో నూటికి తొంభై తొమ్మిది మంది పార్టీ వర్కర్లే! అక్కడ పార్టీ వర్కర్లకే ప్రమోషన్లు, అవార్డులు, కార్లు, భవనాలు.

దేశంలో ఎవడు పుట్టినా, చచ్చినా కంపల్సరీగా రికార్డుల్లోకి ఎక్కుతుంది. ప్రతి వ్యక్తి వద్దా పాస్ పోర్టు లాంటి ఐడెంటిటీ కార్డు తప్పనిసరి - అది చూపకపోతే జైలు. దేశంలో మీసమొచ్చిన మగాణ్ణల్లా లాక్కుపోయి మిలిటరీ ట్రైనింగు ఇస్తారు. నో అనేవాణ్ణీ, వెనకాల గొణిగే వాణ్ణీ అర్ధరాత్రి పోలీసులు వచ్చి లేపి తీసుకుపోతారు. ఏమని అడిగిన వాణ్ణి కాల్చి పారేస్తారు. మళ్ళీ ఆ వ్యక్తి జాడ తెలీదు. చెప్పే వాళ్లుండరు. అసలు అడిగే దమ్మెవరికి? కొన్నేళ్ల తర్వాత ఆ వ్యక్తి తిరిగి వస్తే "ఓహో" అనుకుంటారు. ఇన్నాళ్లూ 'ఏం జరిగిందని వీళ్లు అడగరు - వాడు చెప్పడు)

అక్కడ జనాభా అతి తక్కువ. ఐనా సరే వేలాది ప్రజలు రోడ్లపై చేరి గుంపులు గుంపులుగా అలా జరుపుకుంటున్న వేడుకల్లో ప్రజలు దేశాధ్యక్షుని వీరోచిత సాహసగాథలు బుర్ర కథలు కట్టి పాడుకుంటున్న దృశ్యాలను ప్రపంచ దేశాలకు లైవ్ టెలికాస్ట్ చేస్తున్నారు. (పార్టీ వర్కర్లు కాని వాళ్లని వీపుకి రైఫిలు ఆన్చి లాక్కొచ్చారు - రైఫిలు

టీవీ స్క్రీనుపై కనబడదుగా! - లోపల ఇష్టం లేకపోయినా వాళ్లు ప్రాణ భయంతో తాళం వేస్తున్నారు.)

ఆ మందలో ఒకడు అంబాజీ పేట ఆముదం మొహం పెట్టి తప్పెట్లూ, తాళాలతో భజన చెయ్యనని మొరాయించి దౌడు తీశాడు. అంతే! వెంటనే నలుగురు సోల్జర్లు (అక్కడ పోలీసులు నామ్‌కే వాస్తేగా ఉంటారు - దేశం నిండా మిలిటరీ వాళ్లే! భుజాలపై వేలాడే ఏకే 47లతో) తూనీగల్లా వాణ్ణి వేటాడి పట్టుకుని చుట్టుముట్టి రోడ్డు సైడుకి బూటు మడమలతో తంతూ ఈడ్చుకుపోయారు. వెనకనే వస్తున్న పహరా వ్యానులోని సోల్జర్లు రక్తం ఓడుతున్న వాడికి పలుగూ, పారా అందించారు. పది రైఫిల్సు వాడికి గురి చెయ్యబడ్డాయి. వాడికి నూరేళ్లూ నిండిన సంగతి తెలిసిపోయింది. లోతుగా ఆరడుగుల గొయ్యి తవ్వి అందులో నించుని పలుగూ, పారా బైట పడేశాడు. రైఫిల్సు ధడధడా పేలాయి. వాడు తవ్విన గోతిలో వాడే కుప్పకూలాడు. సోల్జర్లు గబగబా మట్టితో గోతిని పూడ్చి చదును చేసి ముందుకు సాగారు. జనంలో ఎవరూ ఆ సంఘటనని చూడలేదు - వినలేదు - చర్చించుకోలేదు - అని భావించాలి. జనవాహిని యథాతథంగా సాగిపోతూనే వుంది. ఈ వివరాలను టీవీ కెమేరాలు ఫోకస్ చెయ్యలేదు. పాపం - అవి గుడ్డివి కదా!

✳ ✳ ✳

అక్కడ రాజభవనంలో - తప్పు తప్పు! అధ్యక్షుని ప్రాసాదంలో దేదీప్య మానమైన దర్బారు హాల్లో ప్రముఖులకి విందు ఏర్పాటైంది. ఎక్కడ చూసినా ఖరీదైన ఫర్నిచరు - గోడలపై నిలువెత్తు లేండ్‌స్కేప్ పెయింటింగ్సు - అద్భుతమైన ఇంటీరియర్ డెకరేషన్ - వాల్ టు వాల్ కార్పెట్‌పైన సాండ్లియర్లు.

ఎన్నో రకాల వైన్సు, విస్కీలు, బ్రాందీలు, వోడ్కాలు, రమ్ములు, కాక్‌టెయిల్సు.... ఎవరి టేస్టుకి తగినట్లు వారికి. మధ్యలో ప్లేట్లలో కబాబ్ క్రంబ్స్ - టూత్ పిక్స్. వెస్ట్రన్ మ్యూజిక్. గెస్టులందరూ యూరోపియన్ గెటప్‌లో వచ్చారు. జెంట్స్ సూట్సులో - లేడీస్ స్కర్టు, బ్లౌజు, జ్యూయలరీతో వెలిగిపోతున్నారు. ఒక్కొక్కరి ఒంటిపై వేలకొద్దీ డాలర్ల విలువ చేసే వస్త్రాలు, సెంట్సు, ఆభరణాలు!


బాల్ రూం డాన్సుకి రంగం సిద్దంగా వుంది. అంతలో అనౌన్సుమెంటు - ప్రెసిడెంటు వస్తున్నారని. రోల్స్ రాయిస్‌లో ముందూ వెనకా పైలెట్లతో ప్రెసిడెంటు దిగి హాల్లోకి వచ్చాడు. కొయ్య బొమ్మల్లా బిగిసిపోయిన డిగ్నిటరీలందరూ వరసగా క్యూలో నిలబడి ఒక్కొక్కరూ ప్రెసిడెంటు సింహాసనం వద్దకు పోయి ఆయన చేతిని కిస్ చేసి తెచ్చిన కానుకలు అందించి వెనక్కి వస్తున్నారు. ఆ దేవేంద్ర వైభవం కన్నుల పండువుగా తిలకించవలసిందే తప్పితే వర్ణించనలవికాదు.

మన హీరోయిన్ (పేరు ఏమని చెప్పను? పేరుని బట్టి ఆ దేశమేమిటో, ఆ వైనమేమిటో మీరు కనిపెట్టేస్తారు కదా!) అప్సరసల అందమంతా పోగుపోసినట్లుండే ఆ ప్రౌఢ యువతికి పాతికేళ్లుంటాయి. ప్రెసిడెంటు ఇన్నర్ సర్కిల్‌లో పనిచేసే ఆమె భర్త మిలిటరీ ఆఫీసరు. ఆమెని చూస్తే మిస్. యూనివర్స్ అనుకుంటారు గాని ఏడాది వయసు పిల్లాడికి తల్లి అని ఎవరూ అనుకోరు. ఎక్కడ ఎంత ఉంటే సౌందర్యమని నిర్వచిస్తారో, అక్కడ - అంత పోగుపోసిన పొంకపు, బింకపు అందాలతో అపర రతీదేవిలా వెలిగిపోతోంది - గాజు పెంకుల మధ్య వజ్రంలా! ఇంకేముంది? సౌందర్యారాధకుడైన ప్రెసిడెంటు కళ్లు ఆ అపరంజి బొమ్మపై పడి అయస్కాంతానికి అతుక్కుపోయిన ఇనప ముక్కలా ఆమె వంపు సొంపులకి అతుక్కుని పరుగులు తీశాయి. ఆ చూపుల తూపుల సెగల పొగలు ఆమెకి గిలిగింతలు పెట్టాయి. తానొక అందాల రాశినని ఆమెకి తెలుసు. అందుకే మగాళ్లని రెచ్చగొట్టి పిచ్చెక్కించే తరహాలో ఫ్రాన్సు నుంచి తెప్పించిన రెడ్ కలర్ టూపీస్ ఫాషన్ డ్రస్‌లో మోడల్ గర్ల్ మాదిరి తయారై యవ్వన సంపదలన్నీ ఎక్స్‌పోజ్ అయ్యేలాగా జాగ్రత్త పడింది. తళతళలాడే వజ్రాల నెక్లెస్, మేచింగ్ ఇయర్ రింగ్స్, చేతులకి గోల్డ్ బ్రేస్లెట్స్, ఖరీదైన డైమండ్ స్టడెడ్ రిస్ట్ వాచి, లాంగ్ లెగ్స్‌కి అతుక్కుని వున్న బ్లాక్ నెట్ లేస్ స్టాకింగ్సు, పెదాలని దొండపళ్లలా భాసింపచేసే ఎర్రని లిప్‌స్టిక్ - చేతిలో రెడ్ ముఖమల్ హేండ్ బ్యాగు - జెంట్స్‌ని వెర్రెక్కించి ప్రొవోక్ చేసే చిరు మందహాసం! ప్రెసిడెంటు కళ్లు తన అందాలని మెచ్చికోలుగా చూడటం నిజంగా గర్వకారణమే - అంటే ఆనాటి పార్టీలో తానే తిరుగులేని అందగత్తెనని అర్థం!

కానుకల సమర్పణ పర్వం ఐనాక ప్రెసిడెంటు టూకీగా చిన్న ఎనౌన్సుమెంటు చేశాడు - 'త్వరలో ప్రపంచ దేశాలు విస్తుపోయేలా, నభూతో నభవిష్యతి - అనే రీతిలో దేశాధ్యక్షుడికి ప్రతిష్ఠాకరమైన నూతన భవనాన్ని నిర్మించాలని పార్లమెంటు తాజా నిర్ణయం తీసుకున్నది.' (అతను మరణించేవరకూ లేదా అతనికంటె బలాధికుడు ఎవడైనా ఆ నియంతని మిలిటరీ విద్రోహచర్యతో పదవీచ్యుతుణ్ణి చేసేవరకూ అతనే అధ్యక్షుడు. అందుకని తనకోసమే ప్రజల సొమ్ముతో వేరొక విలాస వంతమైన భవనం నిర్మిస్తాడని అందరికీ తెలుసు. కాని ఎవరూ ప్రాణ భయంతో పెదవి విప్పరు. ఆ దేశాలన్నింటిలోనూ అంతే!). సభికుల చప్పట్లు మారుమ్రోగాయి.

అంతలో అక్కడికి జెయింట్ సైజ్ కేక్‌ని రోలర్సు ఏర్పాటు చేసి తెచ్చారు. దానిపై ముప్ఫయి ఐదు వెలిగించిన కేండిల్సు అమర్చారు. పదేళ్లబట్టీ ఆ సంఖ్య మారకుండా అలాగే వుంది. ప్రెసిడెంటు గ్రేస్‌ఫుల్‌గా లేచి కొవ్వొత్తులు ఆర్పి బంగారు కత్తితో కేక్ కట్ చేశాడు. - మళ్లీ చప్పట్లు. అతనొక పీస్ తిని ప్రక్కకి తొలగగా, మహా ప్రసాదం లాగా అక్కడి డిగ్నిటరీలు ఒక్కొక్కరే వచ్చి పీస్‌లు తినసాగారు. ఆ తతంగం పూర్తి కాగానే సరౌండ్ సౌండ్ మ్యూజిక్ సిస్టంలోంచి చక్కటి వీనుల విందైన పాప్ మ్యూజిక్ ప్లే అయింది. డాన్సు హాల్లో లైట్సు డిమ్ అయ్యాయి. గెస్టులు చాలామంది జంటలుగా ఏర్పడి డాన్స్ ప్రారంభించారు.

దేశాధ్యక్షుడు లేచాడు - ఆజాను బాహుడు, మధ్య వయస్కుడైన అతను ఎప్పుడూ మిలిటరీ యూనిఫాంలో వుంటాడు. దానికి చాలా మెడల్సు,





## బిజీ...బిజీ

కొన్ని పాత్రలు కొంతమంది నటులకు మంచి పేరు తీసుకొస్తాయి. ఈమధ్య ధర్మవరంకి లెక్చరర్ పాత్రలు చాలా మంచి పేరు తీసుకొచ్చాయి. మోడ్రన్ లెక్చరర్ అంటే ధర్మవరపు సుబ్రహ్మణ్యమే అన్నట్లు అనిపించాయి. బిజీ అయ్యాడు. స్వతహాగా రచయిత అయిన ధర్మవరం మరిన్ని మంచి పాత్రల సృష్టికి కృషి చేస్తాడని ఆశిద్దాం! (అయితే షార్ట్ టెంపర్ తగ్గించుకోవాలి)

రంగు రంగుల బేండ్స్ అలంకరించి వుంటాయి. అతని కళ్లు డేగకళ్లలా, పెద్దపులి కళ్లలా భయంకరంగా చూపరుల చూపులను నిశితంగా కలుసుకుంటాయి. అందుకే ఆయనకి ఎవరూ ఎదురు పడి, ఎదురు చెప్పే సాహసం చెయ్యరు. కసరత్తుతో రాటు దేలిన దేహం, భారీగా నిండైన విగ్రహం - తల, బుర్ర మీసాలు ఎల్ల వేళలా తెల్లరంగు మాయకుండా వుంటాయి. అంత సమీపంలో అతనిని చూసిన హీరోయిన్ గుండెలు కలదరించాయి. అతని మేన్లీనెస్‌కి స్పందించి, అతని సాన్నిహిత్యాన్ని ఒక వరంగా భావించింది.

ప్రెసిడెంటు భారీగా అడుగులు వేసుకుంటూ ...తో డాన్స్ చేస్తున్న మన హీరోయిన్ వున్న చోటికి ...వాడు. ఆమె దేవ కన్యలా, మెరుపు తీగలా, ...గరంలా గిరగిరా తిరుగుతూ అద్భుతంగా ...స్తున్న నృత్యం చూసి థ్రిల్ ఐపోయాడు. ఆ డాన్స్ ...బర్ ఐపోయి మరోటి మొదలయ్యే లోపల ఆమె ...ని అందుకున్నాడు. ఆమె భర్త సగౌరవంగా ...లగాడు - ఎటికెట్‌ని మన్నిస్తూ.

మరో డాన్స్ నెంబర్ ఆరంభం కాగానే ఆ డిమ్ ...ంగులో డాన్స్ చేస్తూనే ఆమెని వేరే చోటికి ...లించుకుపోయాడు.

"నువ్వు చాలా అందగత్తెవి సుమా!"

"థాంక్స్! కాని, పొగడ్తలు నాకు నచ్చవు!"

"మరి నీకు నచ్చేవి ఏమిటి?"

అంటూనే ఆమె అధరామృతాన్ని చవిచూడ ...డు. అతని బలమూ, శక్తీ అనుభవంలోకి ...నే ముగ్ధురాలైంది.

ఆ డాన్సు నెంబర్ పూర్తి కాగానే ప్రెసిడెంటు ...డి మండి మాయమయ్యాడు. వెళ్లబోతూ ...ని పిలిచి ఏదో చెప్పాడు. నృత్యాలు కొనసాగుతూనే వున్నాయి. రిలీఫ్ అయిన హీరోయిన్ వద్దకి ఒక మిలిటరీ వుమన్ వచ్చి ఆమెని తనతో తీసుకుపోయింది - భర్తతో సంప్రదించే వ్యవధి కూడా ఇవ్వకుండా. లోపల చాలా గదులు దాటాక ఒక దేదీప్యమైన హాలు. అందులో ఒక ప్రక్క ఆరు మీటర్ల వ్యాసం గల హంస తూలికాతల్పం. పైన షాండ్లియరు నుండి నేలవరకూ దిగే వల్పటి తెరలు, ప్రక్కనే డ్రెసింగ్ టేబిల్లు. మరొక ప్రక్క డిన్నర్ టేబిలుపై వేడి వేడిగా సెగలు పొగలూ కక్కే పదార్థాలు - పళ్లూ, పాలు, షర్బత్‌లు - ఇంకొక ప్రక్క ఫౌంటెన్. స్విమ్మింగ్ పూల్ పరిమాణంలో టబ్‌బాత్. ఎక్కడ ఎటు చూసినా బంగారం. కళ్లు చెదిర్చే ఇంటీరియర్ డెకరేషన్. వేర్వేరు రతి భంగమలలో లైఫ్ సైజు న్యూడ్ మిథునాల ప్రతిమలు. గోడల పైన కూడా శృంగార కేళి పెయింటింగ్సు. హీరోయిన్ గుండె గొంతులో చిక్కుకున్నట్లయింది. మిలిటరీ వుమన్ అదృశ్యమయింది.

"హలో బ్యూటీ! నీ పేరేమిటి?"

తన వెనగ్గా రిచ్ మేల్ వాయిస్ విని ఉలిక్కిపడింది. ఆల్మోస్ట్ ఆమెని ఆనుకుని నిలబడిన భారీ మగాడు సాక్షాత్తు దేశాధ్యక్షుడు. పులి గుహలో చిక్కుకున్న లేడి పిల్లలా బెదురు చూపులు చూస్తూ తన పేరు చెప్పింది.

చాలా చనువు తీసుకుని డిన్నర్ టేబిల్ వద్దకి తీసుకునిపోయి ఆమెకి ప్లేటులో తన్నే స్వయంగా హాట్ హాట్ డిషెస్ వడ్డించాడు. తానొక ప్లేటు తీసుకున్నాడు. ఆమెకి అదంతా ఒక అద్భుత స్వప్నమో యదార్థమో తెలియరాలేదు.

డిన్నర్ ముగించాక అక్కడి వింతలు చూపే మిషతో ఆమె చెయ్యి పట్టుకొని కొన్ని అడుగులు నడిపించి హఠాత్తుగా ఆమెని తనవైపుకి తిప్పుకుని కౌగిలించి లేత గులాబీ పెదాలపై గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.

ఆమె ఆ కౌగిట్లో ఒదిగి కరిగిపోయింది.

* * *

పార్టీ కోలాహలంగా కొనసాగుతూనే వుంది. సడన్‌గా ప్రత్యక్షమైన భార్య నలిగిన గులాబీలా వుండటం చూసి -

"ఇంతసేపూ ఎక్కడికి వెళ్లావు? ఏమైంది నీకు?" భర్త ఆదుర్దాగా అడిగాడు.

ఆమె పెదవి కదిపే లోపల ఇద్దరు మిలిటరీ ఆఫీసర్లు అతనిని తమతో తీసుకుపోయి -

"ప్రెసిడెంటుగారు నీ సేవలకి మెచ్చి నిన్ను మిలిటరీ జనరల్‌ని చేసి, ఒక భవనం, ఒక కారు, లక్ష డాలర్లు నగదు బహూకరించే ఏర్పాటు చేశారు."

అతను తన చెవులను తానే నమ్మలేకపోయాడు. హఠాత్తుగా ఈ అవ్యాజమైన కరుణకి తాను నిజంగా పాత్రుడా? ప్రత్యుత్తరం ఏమివ్వాలో తోచే లోపల వాళ్ల వాక్యాన్ని పూర్తి చేశారు.

"అందుకు ప్రతి ఫలంగా...."

వాళ్ల మాటలు విని నవ్వాలో, ఏడవాలో తెలీని పరిస్థితి. తన అభిప్రాయంతో వాళ్లకి సంబంధం లేదనీ, ఏదో ఫార్మాలిటీగా అడిగారనీ, ఒప్పుకోకపోతే ఫైరింగ్ స్క్వాడ్ తూటాలు తన శరీరాన్ని తునాతునకలు చేస్తాయనీ అతనికి తెలియకపోదు.

అతని పెదాలపై నిర్వేద పూరితమైన వెర్రి నవ్వొకటి మొలిచింది - ఆ నవ్వుకి అర్థాన్ని పీకితే - బ్రతికుంటే బలుసాకు తిని బతక వచ్చునని! సోల్జర్లు అతనికి చెరో పక్కా ఏకే 47లు ధరించి కొలువు తీర్చారు.

క్షణాల్లో అక్కడ మతాధిపతి ప్రత్యక్షమయ్యాడు. ఎందుకో అర్థమయ్యేలోగా మ్యూజిక్ ఆగి, ఎనౌన్సుమెంటు వినిపించింది.

"రెండు ముఖ్య కార్యక్రమాలు మొదలౌతున్నాయి. అందరూ సావధానంగా గమనించండి.

మతాధిపతి హీరోయిన్ మొదటి పెళ్లి రద్దుచేసి, ఆమెకి ప్రెసిడెంటుతో మళ్లీ పెళ్లి జరిపించాడు - మూడు ముక్కల్లో! సభికులు ఆనందంతో చప్పట్లు కొట్టారు.

వాళ్ల దేశాచారం ప్రకారం బ్రైడల్ గౌనులో వున్న హీరోయిన్ వేలికి వెడ్డింగు రింగు తొడిగి, పెదాలపై కిస్ చేసి, తన దృఢమైన బాహువుల్లో ఆమెని ఎత్తుకుని నిష్క్రమించాడు ప్రెసిడెంటు. మీడియామెన్ కోలాహలానికి అంతులేదు. ఆ కల్యాణ ఘడియల్ని ప్రపంచ దేశాలన్నింటికీ లైవ్ టెలికాస్ట్ చేశారు.

మళ్ళీ మ్యూజిక్ స్టార్టయి వేడుకలు తెల్లవార్లూ కొనసాగాయి.